క్లుప్తంగా

'పురం'లో తిరంగా ర్యాలీ



తిరంగా ర్యాలీలో పాల్గొన్న బీజేపీ శ్రేణులు

హిందూపురం టౌన్: బీజేపీ పట్టణ అధ్యక్షురాలు అంజలి అధ్యక్షతన హర్ ఘర్ తిరంగా ర్యాలీని సోమవారం నిర్వహించారు. పట్టణంలోని చిన్నమార్కెట్ సర్కిల్ నుంచి ప్రధాన రహదారి గుండా అంబేడ్కర్ సర్కిల్ వరకు ర్యాలీ చేపట్టారు. అనంతరం మానవహారంగా ఏర్పడి నినాదాలు చేశారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు జీఎం శేఖర్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇంటి పట్టాలు మంజూరు చేయండి



తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

పెనుకొండ రూరల్: అర్హులకు ఇంటి పట్టాలను మంజూరు చేయాలని సీపీఎం నాయకులు అర్హులతో కలసి తహసీల్దార్ స్వాతికి సోమవారం వినతిపత్రం ఇచ్చారు. గత పదిహేనేళ్లుగా అద్దె ఇళ్లలో జీవిస్తున్నామని, కియా పరిశ్రమ రాకతో అద్దెలు పెరిగిపోయాయని వివరించారు. అర్హులను గుర్తించి ఇంటి పట్టాలను మంజూరు చేయాలని నాయకులు హరి, బాబావలి, నాగరాజు కోరారు.

కూలిన ఇంటి పైకప్పు



మడకశిర ఎస్సీకాలనీలో వర్షానికి ఇంటి పైకప్పు కూలిన దృశ్యం

మడకశిర: పట్టణంలో కురిసిన వర్షానికి ఎస్సీ కాలనీకి చెందిన సిద్ధమ్మ అనే మహిళ ఇంటి పైకప్పు కూలిపోయింది. ఇప్పటికే పాడి ఆవు మృతి చెందడంతో జీవనోపాధి కోల్పోయాని, ప్రస్తుతం ఇల్లు కూడా కూలిపోవడంతో దిక్కుతోచనిస్థితిలో ఉన్నానని వాపోయింది. వెంటనే ప్రభుత్వం తనను ఆదుకోవాలని విన్నవించింది. ఇదిలా ఉండగా నియోజకవర్గ వ్యాప్తంగా ఆదివారం రాత్రి కూడా విస్తారంగా వర్షాలు కురిశాయి. అమరాపురం మండలంలో 56.2 మి.మీ, రొళ్ల 19.2, గుడిబండలో 18.2, అగళిలో 10.6, మడకశిరలో 7.7 మి.మీ చొప్పున వర్షం కురిసినట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు.

ప్రభుత్వం నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలి



నిరసన తెలుపుతున్న పీడీఎస్‌యూ నాయకులు

హిందూపురం టౌన్: విద్యార్థుల హక్కులను హరించేలా పాఠశాలల్లో విద్యార్థి సంఘాలు, ఇతర రాజకీయ పార్టీలు ప్రవేశించకుండా నిషేధిస్తూ ప్రభుత్వం విడుదల చేసిన ఉత్తర్వులను పీడీఎస్‌యూ నాయకులు తీవ్రంగా ఖండించారు. ఇందులో భాగంగానే వారు సోమవారం పట్టణంలోని అంబేడకర్ సర్కిల్‌లో నిరసన తెలిపారు. ఈ ఉత్తర్వులు విద్యార్థి హక్కులపై దాడిగా భావిస్తున్నామని, వెంటనే వెనక్కి తీసుకోవాలని, లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చెప్పడతామని నాయకులు హెచ్చరించారు. పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు బాబావలి, అనుదీప్, నాజిర్, అనిల్, ఆసిఫ్, మోమిన్ బాషా, షారుక్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

యువతి ఆచూకీ లభ్యం



వైష్ణవిని తహసీల్దార్ వద్ద హాజరుపర్చిన దృశ్యం

పెనుకొండ రూరల్: మూడు రోజుల క్రితం అదృశ్యమైన నగర పంచాయతీ పరిధిలోని వెంకటరెడ్డిపల్లికి చెందిన వైష్ణవి అనే యువతి ఆచూకీని పోలీసులు కనుగొన్నారు. స్థానిక తహసీల్దార్ స్వాతి ఎదుట ఆమెను సోమ వారం ప్రవేశపెట్టారు. అయితే కోనాపురంకు చెందిన అశ్వర్థరెడ్డిని తాను వివాహం చేసుకున్నానని, అతనితోనే కలసి ఉంటానని చెప్పడంతో అతని వెంటనే ఆమెను పంపించారు.

జూదరుల అరెస్ట్

అగళి: మండల పరిధిలోని జీజీ పల్లి సమీపంలో పేకాట ఆడుతున్న ఐదుగురిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్‌ఐ వీరేష్ తెలిపారు. వారి వద్ద ఉన్న రూ.2,230 నగదును స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశామన్నారు.

చినుకు పడితే చిత్తడే !

సాక్షి గ్రౌండ్ రిపోర్ట్

విస్తారంగా వర్షాలు కురుస్తుండటంతో గ్రామీణ ప్రాంతాలతో పాటు పట్టణాల్లోని రహదారులు బురదమయంగా మారాయి. ఎక్కడ చూసినా గుంతల రహదారుల్లో నీళ్లు నిలబడి అపరిశుభ్రత తాండవిస్తోంది. దీనికి తోడు పారిశుధ్య నిర్వహణ పడకేయడంతో వీధులన్నీ కంపు కొడుతున్నాయి. రోగాలు ప్రబలుతాయని ఆయా ప్రాంతాల్లోని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

- గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లన్నీ బురదమయం
- పడకేసిన పారిశుధ్యం
- రోగాలు ప్రబలుతాయని ప్రజల ఆందోళన



పెనుకొండ మండలం శెట్టిపల్లి ఎస్సీ కాలనీకి వెళ్లే రహదారిపై మురుగు నీరు

శెట్టిపల్లిలో కంపు కంపు

పెనుకొండ రూరల్: మండలంలోని శెట్టిపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీ, గిరిజన తండాల్లో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో మురుగు సమస్యతో ప్రజలు సతమతమవుతున్నాయి. దీనికి తోడు ప్రస్తుతం వర్షాలు కురుస్తుండటంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు వాపోతున్నారు.

చిలమత్తూరు: వర్షం వచ్చిందంటే చాలు మండలంలోని పలు గ్రామాల్లో రోడ్లు అన్నీ చిత్తడిగా మారిపోతున్నాయి. మండలంలోని లాలేపల్లి, మొరంపల్లి, మధురేపల్లి, కోడూరు, చిలమత్తూరు గ్రామాల్లో రోడ్లు బురద గుంటలను తలపిస్తున్నాయి. ఎడతెరపి లేని వర్షాలు కురుస్తుండటంతో తీవ్ర అవస్థలు పడుతున్నారు.

పరిగి: మండలంలో శ్రీరంగరాజుపల్లి, బాలిరెడ్డిపల్లి, పాపిరెడ్డిపల్లి, అక్కంపల్లి, పుట్టగూర్లపల్లి, ఆనందపాళ్యం, మూడిండ్లపల్లి, విట్టాపల్లి, బందార్లపల్లి, ముల్లమోతుకపల్లి, బీచిగానిపల్లి తదితర గ్రామాలకు వెళ్లే రోడ్లు అధ్వానంగా తయారయ్యాయి. పారిశుధ్య నిర్వహణ సరిగా లేకపోవడంతో ఆయా ప్రాంతాలు మురికి కూపంగా మారాయి.

రొద్దం: మండలంలో పలు గ్రామాల్లో మట్టి రోడ్లు అధ్వానంగా మారాయి. చిన్నపాటి వర్షం పడితేనే ఈ మట్టి రోడ్లు బురదయంగా మారుతున్నాయి. రొద్దం–హిందూపురం ప్రధాన రహదారి చెరుకూరు వద్ద రోడ్డు బురదయమం కావడంతో వాహనదారులు ఇబ్బందులు పడతున్నారు. వైఎస్‌ఆర్ విగ్రహం సమీపంలోని పావగడ–పెనుకొండ ప్రధాన రహదారిపై మోకాలి లోతు వర్షం నీరు నిలబడడంతో కంపు కంపుగా మారింది.

అమరాపురం: మండల పరిధిలోని గొడనకుంటలోని కొన్ని వీధుల్లో వర్షం రావడంతో బురదమయంగా మారాయి. ఈ గ్రామంలో 800 కుటుంబాలు ఉన్నాయి. దాదపు మూడు వేల వరకు జనాభా వుంది. మండల కేంద్రానికి రెండు కిలోమీటర్ల దూరంలోని గ్రామంపై ప్రత్యేక దృష్టిసారించి పారిశుద్యంపై దృష్టి సారించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

అగళి: మండల పరిధిలోని ఆలూడి గ్రామంలోని ఇందిరమ్మ కాలనీ వెళ్లే రహదారి కంపు కంపుగా మారింది. జోరుగా వర్షాలు కురుస్తుండటం డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో మురుగు నీరు రోడ్లపై నిలుస్తోంది.

మడకశిరరూరల్: మడకశిర మండలం ఎల్లోటి గ్రామంలో ప్రధాన రోడ్డుపై గుంతలో వర్షపు నీరుతో పాటు మురికి నీరు నిల్వ ఉండడంతో నడిచి వెళ్లడానికి కూడా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. డ్రైనేజ్ సౌకర్యం కల్పించే వరకు కనీసం మట్టినైనా వేయాని మొరపెట్టుకుంటున్నా ఎవరూ కనికరించడంలేదని స్థానికులు వాపోతున్నారు.

హిందూపురం: పట్టణ, మండల పరిధిలోని పలు ప్రాంతాల్లో అపరిశుభ్రత తాండ విస్తోంది. జోరుగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో కొన్ని ప్రాంతాల్లో రోడ్లలో గుంతల కారణంగా మడుగులను తలపిస్తున్నాయి.

రొళ్ల: మండలంలోని టీడీ పల్లిలో ప్రధాన రోడ్డు మురుగునీరు నిల్వ ఉంటోంది. ఎగువ ప్రాంతంలో ఉన్న ఎస్సీ కాలనీ నుంచి మురుగునీరు రోడ్డుపై ప్రవహిస్తూ దిగువ ప్రాంతంలో రోడ్డు మధ్యలో మురికి కూపంగా మారి దుర్వాసన వెదజెల్లుతోంది.



పరిగి మండల కేంద్రంలోని ఓ గార్మెంట్స్ పరిశ్రమ వద్ద పేరుకుపోయిన చెత్తాచెదారం

గ్రామంలో 175 కుటుంబాలు 1350 మంది జనాభా ఉంది. మురుగు సమస్యను అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు.



పెనుకొండ పరిధిలోని ఎన్టీఆర్ కాలనీ, జగనన్న కాలనీలకు వెళ్లే రహదారి ఇలా..

ఎన్నాళ్లిలా ?

పెనుకొండ: పట్టణంలోని సత్యసాయి కళాశాల నుంచి బెంగళూరు లేఅవుట్ మీదుగా ఎన్టీఆర్ కాలనీ, జగనన్న కాలనీకి వెళ్లే రహదారి అధ్వానంగా మారింది. వర్షాలు కురుస్తుండటంతో గుంతల్లో నీరు, బురదతో అటుగా వెళ్లాలంటేనే జనం బెంబేలెత్తుతున్నారు.



హిందూపురం: చర్చిరోడ్డులోని రిజిస్టర్ ఆఫీసు వద్ద..



మడకశిర మండలం ఎల్లోటిలో రోడ్డుపై నిల్వ ఉన్న వర్షపు నీరు



అమరాపురం మండలం గొడనకుంటలో కొడిగేపల్లికి వెళ్లే రహదారి బురదమయంగా మారిన దృశ్యం



రొళ్ల మండలం టీడీ పల్లిలో నడిరోడ్డులో నిల్వ ఉన్న మురుగు



చిలమత్తూరు మండలం లాలేపల్లిలో బురదమయంగా మారిన ప్రధాన వీధి



అగళి: డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో ఆలూడిలోని ఇందిరమ్మ కాలనీలో ఇలా..

హామీల అమలుపై ప్రభుత్వాన్ని నిలదీయండి



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త ఈరలక్కప్ప



మడకశిర: క్యూఆర్‌కోడ్‌ను విడుదల చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

- వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త ఈరలక్కప్ప

మడకశిరరూరల్: తప్పుడు హామీలతో అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయినా హామీలు అమలు చేయని సీఎం చంద్రబాబుతో పాటు కూటమి నాయకులను ఎక్కడికక్కడ నిలదీయాలని వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త ఈరలక్కప్ప పిలుపునిచ్చారు. సోమవారం హరేసముద్రం పంచాయతీ కేంద్రంలో సర్పంచ్ కురుబ కరియన్న అధ్యక్షతన బాబు ష్యూరిటీ – మోసం గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈరలక్కప్ప మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రజలకు చంద్రబాబు సూపర్ సిక్స్‌తో పాటు 143 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి ఏడాదైనా హామీలను అమలు చేయకుండా ప్రజలకు మోసం చేశారన్నారు. ఇచ్చిన హామీలను వంద శాతం అమలు చేసిన ఘనత మాజీ సీఎం వైఎస్ జగన్‌కే దక్కుతుందన్నారు. రాష్ట్ర మహిళా విభాగం జనరల్ సెక్రటరీ, రాష్ట్ర కార్యదర్శి చౌళూరు మధుమతిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే వైటీ ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ మద్యంపై కూటమి ప్రభుత్వ నిర్ణయాలు మహిళల జీవితాలను నాశనం చేసేలా ఉన్నాయని విమర్శించారు. కార్యక్రమంలో కుంచిటి వక్కలిగ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు రంగేగౌడ్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రవిశేఖర్‌రెడ్డి, మండల కన్వీనర్ రామిరెడ్డి, ఎంపీపీ కవిత, తాలుకా బీసీ సెల్ అధ్యక్షుడు తిమ్మప్ప, వైఎస్సార్ రాష్ట్ర మహిళా విభాగం జాయింట్ సెక్రటరీ భారతీరెడ్డి, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ హనుమంతు,, రాష్ట్ర యువజన విభాగం సెక్రటరీ చంద్రశేఖర్‌రెడ్డి, తాలుకా, మండల కమిటీల విభాగం అధ్యక్షులు, కార్యదర్శులు, నాయకులు మల్లికార్జున, శేషాద్రి, నాగరాజు, ఈశ్వర్, నటరాజ్, లక్ష్మీనారాయణ, పూజారప్ప, సుధాకర్, మాళ్లమ్మ, లక్ష్మీనారాయణ, నరసింహమూర్తి, నారాయణప్ప, బాలకృష్ణారెడ్డి, నరేష్‌రెడ్డి, మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

మడకశిర: కూటమి ప్రభుత్వ మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని మున్సిపాలిటీ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జ్ భారతిరెడ్డిదేశాయి వైఎస్సార్‌సీపీ శ్రేణులకు సూచించారు. పట్టణంలోని 7, 9, 10, 11, 12వ వార్డుల పరిధిలో పట్టణ కన్వీనర్ వాల్మీకి సతీష్‌కుమార్ అధ్యక్షతన వేంకటరమణస్వామి ఆలయం వద్ద బాబు ష్యూరిటీ–మోసం గ్యారంటీ కార్యక్రమం జరిగింది. భారతిరెడ్డిదేశాయి మాట్లాడుతూ కూటమి పాలనపై ప్రజలు విసిగిపోయి ఉన్నారని, బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో పట్టణ వైఎస్సార్‌సీపీ కన్వీనర్ వాల్మీకి సతీష్‌కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ జయరాజ్, కౌన్సిలర్లు అంజన్‌కుమార్‌యాదవ్, శ్రీనివాసులు, అన్సర్‌ఖాన్, కో–ఆప్షన్ సభ్యుడు ఫకృద్దీన్, నాయకులు బేకరినాగరాజు, ఓంకుమార్, సైపుల్లా, అంజలి, నవీన్, గోపి, ధను తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్యం అందించాలి

హిందూపురం: హిందూపురం ప్రభుత్వాస్పత్రిలో ఆధునిక డెంటల్ ల్యాబ్ టెక్నీషియన్, వైద్యులు అన్ని ఉన్నా మెరుగైన వైద్యం అందించడం లేదని ప్రజాసంఘాల నాయకులు విమర్శించారు. ఈ మేరకు సోమవారం గ్రీవెన్స్ సెల్‌లో డిప్యూటీ తహసీల్దార్ మైనుద్దీన్‌కు వినతిపత్రాన్ని అందించారు. వైద్య సేవలు సక్రమంగా అందించేలా చూడాలన్నారు. ఆర్‌వైఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, ఎంఐఎం మున్నా, ఆల్ ఇండియా బీఎస్పీ పార్టీ జిల్లా అధ్యక్షులు హరికృష్ణ పాల్గొన్నారు.

లైసెన్స్ రెన్యూవల్ చేయాలి

పెనుకొండ రూరల్/రొద్దం: ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్‌ఏ రెన్యూవల్ చేయాలని దళిత సంఘాలు, మానవ హక్కుల పరిరక్షణ మండలి సభ్యులు, ట్రేడ్ యూనియన్ నాయకులు నిరసన ర్యాలీ చేపట్టారు. ముందుగా అంబేడ్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ర్యాలీగా వెళ్లి ఆర్డీఓ ఆనంద్ కుమార్‌కు వినతిపత్రం ఇచ్చారు. జిల్లా మాజీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు ఎంఎస్ మూర్తి , పెద్దన్న, రామాంజినేయులు, అనిల్, తదితరులు పాల్గొన్నారు. మరోవైపు రొద్దంలోనూ ఎఫ్‌సీఆర్‌ఏ రెన్యూవల్ చేయాలంటూ దొడగట్ట గోపాల్, సీడీసీ మెంబర్ల ఆర్డీటీ మహిళా సంఘం సభ్యుల ఆధ్వర్యంలో ప్రధాన వీధుల్లో ర్యాలీ నిర్వహించారు.

భక్తిశ్రద్ధలతో జ్యోతుల ఉత్సవం



జ్యోతులు మోస్తున్న భక్తులు

మడకశిరరూరల్: మండల పరిధిలోని జిల్లెడుగుంట సమీపంలో వెలసిన కంబాల నరసింహస్వామికి శ్రావణ సోమవారం సందర్భంగా జిల్లేడుగుంట గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో జ్యోతుల ఉత్సవాన్ని నిర్వహించారు. జ్యోతులను ఊరేగింపుగా తీసుకొచ్చి స్వామి వారికి సమర్పించి పూజలు నిర్వహించారు.

రాఘవేంద్రస్వామి మఠంలో పూజలు



రాఘవేంద్రస్వామి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

పెనుకొండ: పట్టణంలోని రాఘవేంద్రస్వామి మఠంలో సోమవారం మధ్యారాధన సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కర్ణాటక, తెలంగాణతో పాటు రాష్ట్రంలోని పలు ప్రాంతాలకు చెందిన భక్తులు పెద్ద ఎత్తున పూజల్లో పాల్గొన్నారు.

మల్లేశ్వరస్వామికి పూజలు



అలంకరణలో మల్లేశ్వరస్వామి

గుడిబండ: మండల పరిధిలోని కొంకల్లు సమీపంలో వెలిసిన మల్లేశ్వరస్వామికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. తొలుత శివలింగంపై పాలు, పెరుగు, తేనె, నెయ్యి, గంగాజలంతో అభిషేకించారు. అనంతరం మారేడు పత్రంతో ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.

నేడు 'బాబు ష్యూరిటీ – మోసం గ్యారెంటీ'

లేపాక్షి: మండలంలోని కోడిపల్లి పంచాయతీలో మంగళవారం సాయంత్రం 4 గంటలకు 'బాబు ష్యూరిటీ–మోసం గ్యారెంటీ' కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నిస్సార్ అహమ్మద్ ఒక ప్రకటనలో తెలిపారు.

గోరంట్ల: మండల పరిధిలోని బూదిలి, గౌనివారిపల్లి, కొండాపురం, మలసముద్రం, మల్లాపల్లి గ్రామ పంచాయతీలతో పాటు గోరంట్లలో మంగళవారం రీకాలింగ్ చంద్రబాబు మ్యానిఫెస్టో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ వెంకటేష్, టౌన్ కన్వీనర్ మేదర శంకర తెలిపారు. వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీచరణ్ హాజరవుతారన్నారు. ఉదయం 8 గంటలకు బూదిలిలో కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు.

గుడిబండ: మండలం పరిధిలోని ముతుకూరు, గుడిబండ గ్రామాల్లో 'బాబు ష్యూరిటీ – మోసం గ్యారంటీ' కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ డీఎల్ యంజారేగౌడు, జిల్లా ప్రధాన కార్యదర్శి జీబీ శివకుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. గుడిబండ గ్రామంలో మంగళవారం ఉదయం 11 గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు.

మడివాళ మాచిదేవునికి పూజలు

అమరాపురం: మండల కేంద్రమైన అమరాపురంలోని కోట వీధిలో చాకలి కులస్తుల పెద్ద మడివాళ మాచిదేవునికి సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మడివాళ మాచిదేవుని చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూజలు చేశారు. అనంతరం వచ్చిన భక్తులకు అన్నదానం చేశారు. చాకలి సంఘం సభ్యులు మాట్లాడుతూ మడివాళ మాచిదేవునికి త్వరలోనే ఆలయాన్ని నిర్మిస్తామన్నారు.

శక్తి యాప్‌పై అవగాహన

గుడిబండ: మండల పరిధిలోని కరికెరలో ఉన్న కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాల, కళాశాల విద్యార్థినులకు శక్తి యాప్‌పై సోమవారం అవగాహన కల్పించారు. కానిస్టేబుల్ రేణుక, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వ్యక్తికి గాయాలు

అగళి: మండల కేంద్రంలోని జాతీయ రహదారి కూడలిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో రాజశేఖర్ అనే వ్యక్తి గాయపడ్డాడు. స్థానికుల వివరాలమేరకు.. మండలంలోని రామనపల్లికి చెందిన రాజశేఖర్ మరో వ్యక్తితో కలసి అగళి నుంచి రామనపల్లి ద్విచక్ర వాహనంలో వెళ్తున్నారు. అయితే జాతీయ రహదారి కూడలి వద్ద హైదరాబాద్ నుంచి తుమకూరు వెళ్తున్న ఐచర్ వాహనం బైక్‌ను ఢీ కొట్టింది. రాజశేఖర్‌కు బలమైన గాయాలు కావడంతో తూమకూరుకు తరలించారు.

నేడు విద్యుత్ అదాలత్

పెనుకొండ రూరల్: విద్యుత్ వినియోగదారుల కోసం హిందూపురం డివిజన్ కేంద్రంలోని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయంలో మంగళవారం ప్రత్యేక విద్యుత్ అదాలత్‌ను నిర్వహిస్తున్నట్లు ఏఈ నారాయణస్వామి ఒక ప్రకటనలో తెలిపారు. పెనుకొండ, హిందూపురం, పరిగి, లేపాక్షి, చిలమత్తురు, మడకశిర, అమరాపురం, గుడిబండ, రొళ్ల, అగళి, సోమందేపల్లి, రొద్దం మండలాలకు చెందిన వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

వివిధ సమస్యలపై 16 అర్జీలు

పెనుకొండ రూరల్: పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికను ఆర్డీఓ ఆనంద్‌కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. వివిధ సమస్యల పరిష్కారానికై 16 ఫిర్యాదులు అందినట్లు ఆర్డీఓ తెలిపారు.

వాహనాల తనిఖీ

అగళి: మద్యం సేవించి వాహనాలు నడపకూడదని ఎస్‌ఐ వీరేష్ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని మడకశిర రోడ్డులో పోలీస్ సిబ్బందితో వాహనాల తనిఖీ నిర్వహించారు. ట్రాఫిక్ రూల్స్‌ను అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

ట్రాన్స్‌ఫార్మర్లు మంజూరు చేయండి

పెనుకొండ: ట్రాన్స్‌ఫార్మర్లుమంజూరు చేయాలని సోమందేపల్లి మండలం మండ్లి గ్రామానికి చెందిన రైతులు కురుబ అనిల్, తలారి శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు. పెనుకొండ ట్రాన్స్‌కో సబ్‌స్టేషన్ ఏడీ కార్యాలయం వద్ద వారు మాట్లాడుతూ ఇప్పటికే

సంక్షిప్త సమాచారం

ట్రాన్స్‌ఫార్మర్లకు రూ.25 చొప్పున డీడీలు చెల్లించినా ట్రాన్స్‌ఫార్మర్లు మాత్రం ఇవ్వడం లేదన్నారు. ఉన్నతాధికారులు తమకు న్యాయం చేయాలని, లేకపోతే ఆత్మహత్యే శరణ్యమని ఆవేదన వ్యక్తం చేశారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

అమరాపురం: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం ఉదయం 11 గంటలకు మండల సర్వసభ్య సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు ఎంపీడీఓ రామరావు తెలిపారు. ఈ సమావేశానికి ఎంపీపీ, వైస్.ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, కోఆప్షన్ సభ్యుడు, అన్ని శాఖల అధికారులు తమ నివేదికతో తప్పక హాజరు కావాలని కోరారు.

అథ్లెటిక్స్‌లో విద్యార్థుల ప్రతిభ

అమరాపురం: రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలు బాపట్లలో ఈ నెల 9వ తేదీ నుంచి 11 వరకూ జరిగాయి. మండల పరిధిలోని హాలుకూరు గ్రామ సమీపంలో ఉన్న డాక్టర్ బీఆర్. అంబేడ్కర్ గురుకుల బాలికల పాఠశాల విద్యార్థులు రాష్ట్రం తరపున పాల్గొన్నారు. షాట్‌పుట్‌లో కోవెల ఐదో స్థానంలో, రిలే పరుగు పందెంలో లక్ష్మీబాయ్, వరలక్ష్మి, రష్మీబాయ్ 6వ స్థానం దక్కించుకున్నట్లు పీడీ రోజా తెలిపారు.

నాగరత్నప్ప మృతికి నివాళి

అమరాపురం: మండల పరిధిలోని తమ్మడేపల్లికి చెందిన కుంచిటి వక్కలిగ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వీరక్యాతరాయప్ప సోదరుడు నాగరత్నప్ప (74) అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త ఈరలక్కప్ప తమ్మడేపల్లి గ్రామానికి చేరుకుని నాగరత్నప్ప మృతదేహం వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

వైఎస్సార్‌సీపీలోకి చేరిక

మడకశిరరూరల్: మండలంలోని హరేసముద్రం పంచాయతీకి చెందిన పలువురు టీడీపీ, కాంగ్రెస్ పార్టీలను వీడి సోమవారం వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త ఈరలక్కప్ప సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కరియన్న, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

జీఓ రద్దు చేయాలి

పరిగి: పాఠశాలల్లో కళాశాలల్లో విద్యార్థి సంఘాలకు ప్రవేశం రద్దు చేస్తూ ఇటీవల ప్రభుత్వం జారీ చేసిన జీఓను వెంటనే రద్దు చేయాలని పీడీఎస్‌యూ నాయకులు డిమాండ్ చేశారు. పరిగి మండలంలోని కొడిగెనహళ్లిలో సోమవారం ప్రభుత్వ జీఓ ఉత్తర్వుల ప్రతులను దగ్ధం చేశారు. జిల్లా ఉపాధ్యక్షుడు భగత్ మాట్లాడుతూ నారాయణ, చైతన్య వంటి విద్యా సంస్థల్లో జరుగుతున్న ఫీజుల దోపిడీ నిలదీస్తామని జీవో జారీ చేశారన్నారు. వెంటనే జీఓ రద్దు చేయకపోతే ఉద్యమిస్తామని హెచ్చరించారు.